ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2లో GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 08 -12-2024

జనరల్

1

## ఈ నెల 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు.. 9 నుంచి హాల్‌టికెట్లు

### 33 జిల్లాల్లో 1,368 కేంద్రాల్లో పరీక్ష

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** ఈ నెల 15,16 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో 1368 పరీక్ష కేంద్రాలలో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నెల 9 నుంచి హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని.. ఆ రోజు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. రోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది. ఉదయం సెషన్‌లో 8.30 నుంచి 9.30 గంటల వరకు..మధ్యాహ్నం పరీక్షకు 1.30 గంటల నుంచి 2.30 వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నారు. తర్వాత వచ్చిన వారికి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఇవ్వరని అభ్యర్థులకు టీజీపీఎస్సీ సూచనలు చేసింది.

ప్రజాపాలనా విజయోత్సవాలకు గవర్నర్, కేసీఆర్, కిషన్ రెడ్డికి ఆహ్వానం..

2లో



ఇంత దారుణమా..!. టాయిలెట్‌లోని ఫ్లష్ నొక్కలేదని కత్తితో పొడిచి చంపేశారు..!

3లో



ఫ్లైట్లోనే దుకాణం పెట్టిన కరువు జంట.. సీక్రెట్‌గా షూట్ చేసిన సిబ్బంది.. వీడియో వైరల్..





3లో

ప్రధాని మోదీని చంపేస్తామని బెదిరింపులు... ముంబై పోలీసులకు వాట్సాప్ మెసేజ్‌లు..

3లో



# తెలంగాణలో నెక్స్ట్ పవర్ మాదే...

## బీజేపీ చీఫ్ జేపీ నడ్డా కామెంట్స్..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇందుకు లోక్ సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై 6 అబద్దాలు.. 66 మోసాలు పేరుపై శనివారం సరూర్ నగర్ స్టేడియంలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన నడ్డా.. కాంగ్రెస్ పార్టీ పై సంచలన ఆరోపణలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్ షేర్ చాలా తక్కువ వచ్చిందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని స్పష్టం చేశారు. కేంద్రంలో విపక్షాలన్ని ఏకమైనప్పటికీ మూడోసారి మోడీనే గెలిపించారని తెలిపారు. 70 ఏళ్లుగా ప్రభుత్వ వ్యతిరేకత అనే పదం వింటూ వచ్చాం కానీ మోడీ పాలనలో ఇంతవరకు ఆ మాట లేదని చెప్పారు.



అలాగే బీజేపీ 13 రాష్ట్రాల్లో సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉందని, మరో 6 రాష్ట్రాల్లో ఎన్డీఏ అధికారంలో ఉందని, మొత్తం 19 రాష్ట్రాల్లో బీజేపీదే అధికారమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్న జీవి అని, ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలం అని విమర్శలు చేశారు. అంతేగాక బీజేపీతో నేరుగా పోటీలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎప్పుడూ ఓటమే.. ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందని రేవంత్ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. తెలంగాణ, హిమాచల్, కర్నాటక రాష్ట్రాల్లో అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. ఇక రేవంత్ ప్రభుత్వం ఏడాదిగా పేదలను మోసం చేస్తునే ఉందని, ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న 12 వేలు ఏమయ్యాయని, రుణమాఫీ చేయకుండానే రైతులను మోసం చేశారని అన్నారు. తనపై తనకు భరోసా లేని రేవంత్ ప్రజలకు భరోసా ఎలా ఇస్తారని, ఒక్క రైతుకైనా రైతు భరోసా ఇచ్చారా? రైతు కూలీలకు సాయం ఏది అని ప్రశ్నించారు. అలాగే మహిళలకు ఇస్తామన్న 2500 ఏమయ్యాయని, కళ్యాణ లక్ష్మి,

మిగతా 2లో



## తెలంగాణ రాష్ట్రంలో నేటికి అవినీతి, కుటుంబ పాలన కొనసాగుతోంది

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** హైదరాబాద్ నగరంలోని సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ 6 అబద్దాలు, 66 మోసాల పేరుతో బీజేపీ సభను నిర్వహించింది. ఈ భారీ సభకు హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ..
తెలంగాణ రాష్ట్రం ఏ లక్ష్యం కోసం

మిగతా 2లో

## తెలంగాణకు కొత్త నవోదయ విద్యాలయాలు..

### - ప్రధాని మోదీ ఇంట్రెస్టింగ్ ట్వీట్



2



## ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర పోషించారా?

### - ఇప్పుడు గాలి బ్యాచ్‌లను ప్రజలపై వదిలారు: సీఎం రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, నల్లగొండ, డిసెంబర్ 7:** 2014 జూన్ 2కు ఎంత ప్రాధాన్యత ఉందో.. 2023 డిసెంబరు 7కు అంతే ప్రాధాన్యత ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ కోసం పదవి త్యాగం చేసిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ వచ్చే వరకు మంత్రి పదవి అవసరం లేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదని అన్నారు. నల్గొండ జిల్లాలోని మెడికల్ కాలేజీలో జరిగిన తొలి ఏడాది కాంగ్రెస్ పాలన- కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి నల్గొండ వ్యక్తేనని అన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తొస్తుందని పేర్కొన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన చెందారు. ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు అధిక నష్టం జరిగిందన్నారు. గాలి బ్యాచ్‌ను కేసీఆర్ ప్రజలపైకి

మిగతా 2లో

## రాష్ట్రానికి మరో మణిహారం.. యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేసిన సీఎం రేవంత్ రెడ్డి!



**ఇయ్యాల్టి న్యూస్, నల్లగొండ, డిసెంబర్ 7:** తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది. విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు.

కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో

మిగతా 2లో



## ఈ ఏడాదిలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాం..

2లో

### - 'నమ్మి నానబోస్తే' షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూలో కేటీఆర్

## ఫాం హౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్ టీమ్..

### - తినిపొమ్మని గులాబీ బాస్ లంచ్ ట్రీట్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రావాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆహ్వానించారు. ముందుగా కేసీఆర్‌ను ఆహ్వానించడానికి ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బృందాన్ని మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశీధర్ రావులు స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బృందానికి లంచ్ ఆతిథ్యమిచ్చి కేసీఆర్ గౌరవించారు. తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు సమయంలో ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులున్నారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాల స్థాయి నుంచే ప్రారంభమవ్వాలి: ఏపీ సీఎం చంద్రబాబు



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 7:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా శనివారం తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల మెగా సమావేశాలు ప్రారంభమయ్యాయి. 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అయితే ఈ నేపథ్యంలోనే.. ఏపీ సీఎం చంద్రబాబు తల్లిదండ్రులకు పిల్లల చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపాల్సిందిగా సూచించారు. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ కార్యక్రమంలో మంత్రి లోకేష్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి ప్రగతి నివేదికలను పరిశీలించారు."పిల్లల చదువును తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాలని" చంద్రబాబు పేర్కొన్నారు. "వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలి. డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను నాశనం చేసే డ్రగ్స్‌కు సమాజంలో చోటుండకూడద న్నారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఈ ప్రమాదాన్ని కఠినంగా అణచివేస్తామన్నారు చంద్రబాబు. విద్యార్థులు డ్రగ్స్ ప్రమాదాన్ని తెలుసుకుని ఈ పోరాటంలో భాగస్వాములు కావాలి అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాల స్థాయి నుంచే ప్రారంభమవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.



# అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభం.. ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 7:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. గతంలో నిలిచిపోయిన రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించేందుకు చకచకా అడుగులు వేస్తోంది.. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాజధాని ప్రాంతంలో పర్యటించారు.. ఆ తర్వాత నిపుణుల సలహాలు.. సూచనలు.. భవనాల పటిష్టత ఇలా.. ఒక్కో అడుగు ముందుకు పడుతో వచ్చింది.. ఇక, అమరావతిలో భవనాలను పునఃప్రారంభించేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. డిసెంబర్ 15వ తేదీ నుండి బిల్డింగ్ యాక్టివిటీని ప్రారంభించనుంది.. ఎంపిక చేసిన కొన్ని కన్‌స్ట్రక్షన్ మేజర్‌లకు వివిధ ప్రాజెక్ట్ వర్క్‌లు అప్పజెప్పనున్నారు.. ఇక, పాత కాంట్రాక్టులను రద్దు చేసి తాజాగా బిడ్‌లను ఆహ్వానించేందుకు ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపిన విషయం విదితమే.. కానీ, సాధ్యమైనంత వరకు పాత కాంట్రాక్టర్‌ల తోనే పని జరిపించాలని నిర్ణయం తీసుకున్నారు.. బిడ్డింగ్ ప్రక్రియకు అధికారిక గడువు త్వరలో ముగియగానే ఎంచుకున్న సంస్థలకు వర్క్ ఆర్డర్‌లు జారీ చేయనున్నారు..



# ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త.. హైదరాబాద్‌లో పికప్ వ్యాన్ సేవలు..





**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** దూర ప్రాంత ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. హైదరాబాద్‌లో ఆర్టీసీ పికప్ వ్యాన్‌ల సేవలు అమల్లోకి వచ్చాయని ప్రకటించింది. ఈ సేవలు శుక్రవారం నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయని పేర్కొంది. తొలి విడతలో ఈసీఐఎల్-ఎల్బీనగర్ మధ్య ఉన్న ప్రాంతాల నుంచి ఈ పికప్ వ్యాన్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. దూరప్రాంత ప్రయాణికుల కోసం ఆర్టీసీ ఈ పికప్ వ్యాన్‌లను తీసుకొచ్చింది. విజయవాడ, విశాఖ, కాకినాడ, తిరుపతి,ఒంగోలు,నెల్లూరు, కందుకూరు వెళ్లేవారి కోసం ఈ పికప్ వ్యాన్‌లు ఏర్పాటు చేశారు.

కాప్రా మున్సిపల్ కాంప్లెక్, మౌలాలీ హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్, హెచ్‌ఎంటీ నగర్, నాచారం, హబ్సిగూడ, ఉప్పల్ మెట్రో స్టేషన్, నాగోల్, సుప్రజ ఆస్పత్రి, ఎల్బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్ నుంచి పికప్ వ్యాన్‌లు అందుబాటులో ఉంటాయి. మరోవైపు టీజీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఏసీ బస్సుల్లో ప్రయాణించే వారికి శుభవార్త చెప్పింది. అన్ని ఏసీ బస్సు టికెట్లపై 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఏసీ స్లీపర్, ఏసీ సీటర్-స్లీపర్, రాజధాని బస్సుల్లో ఈ ఆఫర్ అందుబాటులో ఉందని వారు తెలిపారు. సులభతరమైన సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ ఆఫర్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆఫర్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం టీజీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని వారు సూచించారు.

## అంబర్ పేట శ్రీరమణ టు చేనంబర్ రూట్ అందుబాటులోకి..కానీ.. ప్రస్తుతం టూవీలర్స్, చిన్న పాటి వాహనాలు మాత్రమే..



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 7:** హైదరాబాద్ అంబర్ పేట ఫ్లైవోవర్ నిర్మాణంలో భాగంగా గత కొంత కాలంగా నిలిచి పోయిన అంబర్ పేట శ్రీరమణ చౌరస్తా నుంచి చే నంబర్ చౌరస్తా వరకు రాక పోకలు తిరిగి శనివారం ప్రారంభమయ్యాయి. కానీ ప్రస్తుతం ద్విచక్రవాహనాలతో పాటు చిన్న పాటి కార్లు, ఆటోలను మాత్రమే ట్రాఫిక్ పోలీసులు అనుమతిస్తున్నారు. కాగా.. చాతా కాలంగా మూసి వేసిన రహదారి అందుబాటులోకి రావడంతో పలు పార్టీల నాయకులు మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు.అంబర్ పేట ట్రాఫిక్ సీఐ లెనిన్ బాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సంబరాల్లో సీపీఎం నాయకుడు ఎం.మహేందర్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు ఎర్రబోలు నరసింహరెడ్డి, మోర శ్రీరాములు ముదిరాజ్, కార్పొరేటర్ బి.పద్మ, కాలేరు మణికాంత్, మధుసూదన్ రెడ్డి, అనంతుల అనిల్, టి.రామారావు యాదవ్, లింగారావు తదితరులు ఉన్నారు.

## నేడు ట్యాంక్‌బండ్‌పై ట్రాఫిక్ ఆంక్షలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నేడు హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఎయిర్ షో నిర్వహించనున్నారు. ఈ ఎయిర్‌షో 30 నిమిషాల పాటు నిర్వహించనున్నారు. ఎయిర్ షోలో భాగంగా వాయుసేన విమానాలు విన్యాసాలు ప్రదర్శించనున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్యాంక్‌బండ్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.





## ప్రజాపాలనా విజయోత్సవాలకు గవర్నర్, కేసీఆర్, కిషన్ రెడ్డికి ఆహ్వానం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. ప్రజాపాలనా విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ రాజ్‌భవన్‌లో గవర్నర జిష్ణుదేవ్ వర్మను, దిల్‌కుషా అతిథిగృహంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి ప్రజాపాలనా విజయోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలను అందజే శారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో మంత్రి సమావేశమయ్యారు. గంట 15 నిమిషాల పాటు మాజీ సీఎం కేసీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య సమావేశం సాగింది. కేసీఆర్‌తో కలిసి మంత్రి లంచ్ చేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్రజాపాలన వేడుకకి రావాలని ప్రభుత్వం తరపున కేసీఆర్‌కు మంత్రి పొన్నం, ప్రోటోకాల్ అధికారులు ఆహ్వానం అందించారు. మంత్రి వెంట అధికారులు, రాజ్యసభ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నిలిపేయండి: హైకోర్టులో పిటిషన్





**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** సచివాలయంలో ఈ నెల 9న జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రేపు జరగనున్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ జూలూరి గౌరీశంకర్ ఆ పిటిషన్‌లో హైకోర్టును కోరారు.తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. విగ్రహం రూపు మార్చడం ద్వారా తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలను కూడా మార్చకుండా చూడాలని కోరారు.గౌరీశంకర్ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉందని తెలుస్తోంది. కాగా, సచివాలయం ప్రాంగణంలో ఈ నెల 9న కొత్తగా తీర్చిదిద్దిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ విగ్రహావిష్కరణకు ప్రభుత్వం ప్రతిపక్ష నేత, కేంద్రమంత్రులను కూడా ఆహ్వానించింది.

## తెలంగాణలో నెక్ట్స్ పవర్ మాదే...

షాదిముబారక్‌కి ఇస్తామన్న లక్ష, తులం బంగారం ఏమైందని నిలదీశారు. అంతేగాక బీసీ సబ్ ప్లాన్.. ఎంబీసీలకు శాఖ ఏవి అని, రైతు, మహిళ, యువత అందరికీ రేవంత్ ప్రభుత్వం వ్యతిరేకమేనని, రేవంత్ రెడ్డి కూడా మాయలఫకీర్ లా డ్రామాలు చేస్తున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక అప్పులు చేయడంలో రేవంత్ రికార్డ్ సృష్టిస్తున్నారని, అప్పులు చేసి పాలించడమే రేవంత్ కు తెలిసిన పని అని, ఆ అప్పులే చివరికి తెలంగాణ ప్రజలను మోసం చేయబోతున్నాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ఒక్కసారి ఓడితే తిరిగి అధికారంలోకి రాలేదని, తెలంగాణలో కూడా ఇదే జరగబోతోందని, బీహార్, యూపీలో కాంగ్రెస్ గెలిచి 30 ఏళ్లకు పైనే అయ్యిందని తెలియజేశారు. తెలంగాణ కోసం మోడీ అనేక అభివృద్ధి పథకాలు ప్రకటించారని, తెలంగాణ అభివృద్ధి కోసం పన్నుల కింద లక్షా 60 వేల కోట్ల సాయం, మూడు వందేభారత్ రైళ్లు, హైవేల కింద ఐదు భారత్ మాల ప్రాజెక్టులు ఇచ్చామని నడ్డా తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో నేటికి అవినీతి, కుటుంబ పాలన కొనసాగుతోంది: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

అయితే ఏర్పడిందో.. ఆ లక్ష్యం ఇంకా నెరవేరలేదని.. పదేండ్ల కేసీఆర్ పాలనకు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగింపుగా ఉందని.. ఈ రెండు పార్టీల ఒక్కటేనని. కేసీఆర్, రేవంత్ రెడ్డి డీఎన్ఏ కూడా ఒక్కటే అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని.. అందులో ఉచిత బస్సు ప్రయాణం మినహా ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని, సంవత్సరం గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెబుతూ.. కాలం వెళ్లదీస్తుందని కిషన్ రెడ్డి అన్నారు.

## ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర పోషించారా?

వదిలారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి కార్యక్రమాలు వద్దంటే.. తెలంగాణ ఎలా ముందుకెళ్తుంది అని ప్రశ్నించారు. 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇస్తే అందులో నల్గొండ జిల్లాకు వేల ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. దేశ చరిత్రలో ఏడాది పాలనలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారని నిరూపిస్తే ఢిల్లీలో క్షమాపణలు చెబుతానంటూ సవాల్ విసిరారు.

## తెలంగాణకు కొత్త నవోదయ విద్యాలయాలు.. ప్రధాని మోదీ ఇంట్రెస్టింగ్ ట్వీట్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** పాఠశాల విద్యను వీలైనంత అందుబాటులోకి తీసుకువచ్చి సమాజంలోని ప్రతి వర్గానికి పాఠశాల విద్యను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం మరో భారీ నిర్ణయం తీసుకుందన్నారు. దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాలు, 28 నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఈ చర్య పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడంతో పాటు అనేక మందికి కొత్త ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ట్విట్టర్ వేదికగా ఆయన వరుస పోస్టులు చేశారు. జాతీయ విద్యా విధానం ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి పాఠశాల విద్యను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా 28 కొత్త నవోదయ విద్యాలయాలకు మా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని దీని వల్ల రెసిడెన్షియల్ మరియు నాణ్యమైన పాఠశాల విద్యను మరింత విస్తృతంగా విస్తరింపజేస్తామని పేర్కొన్నారు. మరో ట్వీట్ చేస్తూ దేశవ్యాప్తంగా కనెక్టివిటీని మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని చెప్పారు.

## రాష్ట్రానికి మరో మణిహారం.. యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేసిన సీఎం రేవంత్ రెడ్డి!

గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో %పూూ% నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లకు జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది.

అదే ఏడాది అక్టోబరు 17న రూ.29 వేల కోట్ల అంచనా వ్యయంతో జెన్ కో నిర్మాణం ప్రారంభించి.. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఇఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనం కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది.

## ఈ ఏడాదిలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాం.. 'నమ్మి నానబోస్తే' షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూలో కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 7:** ఈ ఏడాది కాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాం అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మన పార్టీ తెలంగాణ కోసం ఏర్పడ్డదని, ఇంకో నాలుగు నెలలు అయితే పార్టీ ఏర్పడి 24 ఏండ్లు నిండి 25వ వసంతంలోకి అడుగు పెడుతోందని అన్నారు .నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి 18 ఏండ్లు దాటింది. నాకున్న అవగాహన, ఆలోచన మేరకు ఈ ఏడాది మనకు అత్యంత గడ్డుకాలం అని చెప్పక తప్పదు. ఉద్యమంలో తట్టుకున్నాం.. నిలబడ్డాం.. ప్రజలు మనతోని ఉన్నారు. అందర్నీ జాగృతం చేస్తూ కదిలాం. కేసీఆర్ దీక్షా దివస్.. తదనంతరం డిసెంబర్ 9న ఒక ప్రకటన వచ్చింది. దీన్ని విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నాం.

ఈ రెండు లేకపోతే జూన్ 2 లేనే లేదు. ఈ క్రమంలో వివిధ కార్యక్రమాలు తీసుకున్నాం. రసమయి బాలకిషన్ మంచి ఆలోచనతో వచ్చారు. మాకు కూడా ఒక రోజు కేటాయించాలి. ఈ ఏడాది కాలంలో ఏం జరిగిందో చూపిస్తామని అడిగారు. ఇవాళ నిజంగా 22 నిమిషాల షార్ట్ ఫిల్మ్ చూస్తుంటే.. క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరికి ఆలోచన కలిగించేలా ఉంది. ఎక్కడా కూడా శృతిమించకుండా, సహజంగా నటించారు. మన ఇండ్లలో మాట్లాడే మాటలు, వాస్తవ పరిస్థితులను కళ్లకు కట్టేలా చూపించారు అని కేటీఆర్ తెలిపారు.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

# ప్రధాని మోదీని చంపేస్తామని బెదిరింపులు.. ముంబై పోలీసులకు వాట్సాప్ మెసేజ్‌లు..

**ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, డిసెంబర్ 7:** ప్రధాని నరేంద్రమోదీని చంపేస్తామని ముంబై పోలీసులకు శనివారం బెదిరింపు మెసేజ్‌లు వచ్చినట్లు ఓ అధికారి తెలిపారు. అజ్మీర్‌కి చెందిన ఓ నెంబర్ నుంచి ఈ మెసేజ్ వచ్చినట్లు గుర్తించామని, నిందితుడిని పట్టుకునేందుకు అక్కడికి పోలీస్ టీంలను పంపామని అధికారి తెలిపారు. తెల్లవారుజామున ట్రాఫిక్ పోలీస్ హెల్ప్‌లైన్‌కి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకుని బాంబు పేలుడుకు ప్లాన్ చేసినట్లు పేర్కొన్నాడు. ఈ మెసేజ్ పంపిన వ్యక్తి మెంటల్‌గా సరిగా ఉన్నాడా.? మద్యం మత్తులో ఉన్నాడా..? అని పోలీసులు అనుమానిస్తున్నారు. తదుపరి విచారణ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ముంబై ట్రాఫిక్ పోలీసులకు హెల్ప్‌లైన్‌కి గతంలో సల్మాన్ ఖాన్‌ని చంపేస్తాంటూ కూడా బెదిరింపు మెసేజ్‌లు వచ్చాయి.





## ట్రంప్ విజయంలో బారన్ మాస్టర్ స్ట్రాటజీ ఫలించింది : మెలానియా ట్రంప్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 7:** ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. అయితే, ట్రంప్ గెలుపులో తన కుమారుడు బారన్ ట్రంప్ కీలక పాత్ర పోషించినట్లు కాబోయే ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ తాజాగా తెలిపారు.

ఈ మేరకు ఓ వార్తా ఛానెల్‌కు మెలానియా ఇంటర్వ్యూ ఇచ్చారు. అధ్యక్ష ఎన్నికల్లో బారన్ మాస్టర్ స్ట్రాటజీ ఫలించినట్లు చెప్పారు. ఎన్నికల్లో యువతను ఆకర్షించేందుకు బారన్ ఎంతగానో తోడ్పడినట్లు చెప్పుకొచ్చారు. ప్రస్తుత కాలంలో యవత టీవీ వంటి సంప్రదాయ మీడియా ప్లాట్‌ఫామ్స్‌కు దూరంగా ఉంటున్నారన్నారు. ఫోన్లు, పాడ్‌కాస్ట్‌లకే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని మెలానియా తెలిపారు. ఈ మార్పును బారన్ బాగా అర్థం చేసుకున్నాడని వివరించారు. ఈ ఎన్నికల్లో బారన్ సలహాలు, వ్యూహాలు ఫలించాయని సంతోషం వ్యక్తం చేశారు.

## చీలిక దిశగా ఇండియా కూటమి!? నాయకులు కీలక వ్యాఖ్యలు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 7:** ఇండియా కూటమి చీలిక దిశగా వెళ్తున్నట్లు కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష పార్టీలన్నీ ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఈ కూటమికి మల్లిఖార్జున ఖర్గేను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఆయన సారథ్యంలో లోక్‌సభ ఎన్నికలకు వెళ్లారు. ఎన్డీఏ మెజార్టీ తగ్గించగలిగారు గానీ.. విజయం సాధించలేకపోయారు. అనంతరం హర్యానా, మహారాష్ట్రలో జరిగిన వరుస అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఓటమిని మూటగట్టుకున్నాయి. దీంతో కాంగ్రెస్ తీరుపై మిత్ర పార్టీలు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ దూరం జరిగినట్లుగా సమాచారం. త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగుతున్నట్లు ఆప్ ప్రకటించింది. ఇంకోవైపు పార్లమెంట్‌లో అదానీ లంచాలపై విచారణ జరిపించాలంటూ కాంగ్రెస్ చేస్తున్న పోరాటానికి సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. కాంగ్రెస్ ఒక్కటే ఒంటరిగా పోరాటం చేస్తోంది. దీంతో ఇప్పటికే ఇండియా కూటమిలో చీలికలు వచ్చాయంటూ వార్తలు వినిపిస్తున్నాయి.


ఇదిలా ఉంటే తాజాగా ఇండియా కూటమి బాధ్యతలు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి అప్పగించాలంటూ సమాజ్‌వాదీ పార్టీ డిమాండ్ చేసింది. 100 శాతం మమతనే న్యాయం చేయగలరంటూ ఎస్పీ నేత ఉదయవీర్ సింగ్ వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మరోవైపు ఆర్జేడీ కూడా తామేమీ తక్కువ కాదంటూ.. లాలూ ప్రసాద్ యాదవ్ అయితేనే న్యాయం చేయగలరని.. ఆయనే నిజమైన ఆర్కిటెక్ట్ అని ఆర్జేడీ పేర్కొంది. ఇంకోవైపు ప్రతిపక్షాల కూటమికి నాయకత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మమతా బెనర్జీ చెప్పుకొచ్చారు. ఇలా కూటమిలో భిన్న స్వరాలతో కలకలం రేగుతోంది. ఈ నేపథ్యంలో కూటమి చీలిక దిశగా వెళ్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

## ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసిన మహారాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎంలు



**ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, డిసెంబర్ 7:** మహారాష్ట్ర లో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే , అజిత్ పవార్ లు కూడా ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర శాసనసభ శనివారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎంలతోపాటు ఎమ్మెల్యేలంతా శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు విధాన్ భవన్ కాంప్లెక్స్ ఆవరణలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి సీఎం, డిప్యూటీ సీఎంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు.

# ఇంత దారుణమా..!. టాయిలెట్‌లోని ఫ్లష్ నొక్కలేదని కత్తితో పొడిచి చంపేశారు..!



**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, డిసెంబర్ 7:** దేశ రాజధాని ఢిల్లీలో దారుణం వెలుగు చూసింది. టాయిలెట్‌కు వెళ్లి నీళ్లు పోయలేదని ఓ వ్యక్తిని అత్యంత దారుణంగా హతమార్చారు. గోవింద్‌పురిలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టిస్తోంది. మరుగుదొడ్డి పరిశుభ్రంగా ఉంచుకోవడంపై ఇరుగుపొరుగు వారి మధ్య గొడవలు జరిగాయి. అర్ధరాత్రి వివాదంలో ఓ యువకుడిని కత్తితో పొడిచి చంపారు. మరో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దాడి పాల్పడ్డ వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి గోవింద్‌పురి పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదైంది. మృతులు, నిందితులు ఇరుగుపొరుగు వారని పోలీసులు తెలిపారు. ఒకే భవనంలోని మొదటి అంతస్తులో అద్దెకు ఉంటున్నారు. అయితే వారికి ఉమ్మడి టాయిలెట్ ఉంది. దీంతో పరిశుభ్రతపై వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే సుధీర్ అనే యువకుడిపై భికం సింగ్ కుటుంబసభ్యులు మూకుమ్మడిగా దాడి చేశారు. ప్రాథమిక సమాచారం మేరకు నిందితుడు భికం సింగ్, అతని భార్య మీనా, వారి ముగ్గురు కుమారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో సుధీర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, అతని సోదరుడు ప్రేమ్, స్నేహితుడు సాగర్ గాయపడ్డారు. గాయపడ్డ వారిద్దరినీ పోలీసులు ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో చేర్చారు. ఢిల్లీలోని గోవింద్‌పురి స్ట్రీట్ నంబర్ 6లోని బిల్డింగ్ 482లోని మొదటి అంతస్తులో సుధీర్ తన సోదరుడు, స్నేహితుడితో కలిసి అద్దెకు ఉంటున్నాడు. వారి ముందు భికం సింగ్ కుటుంబం ఉంటోంది. సుధీర్ బిల్డింగ్ మెటీరియల్ షాపులో పనిచేస్తున్నాడు. ఇద్దరూ ఒకే టాయిలెట్‌ను ఉపయోగిస్తున్నారు. భికం సింగ్ కుటుంబసభ్యులు టాయిలెట్‌ను ఉపయోగించుకుని ఫ్లష్ చేయకపోవడంతో గొడవ మొదలైంది. దీనిపై సుధీర్, భికం సింగ్‌ను అడ్డుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఇద్దరు ఇరుగుపొరుగు వారు పరస్పరం ఘర్షణ పడ్డారు. భికం, అతని భార్య, కుమారులు కలిసి సుధీర్‌ను, అతని సోదరుడు స్నేహితుడిని తీవ్రంగా కొట్టారు. ఏకంగా కత్తితో దాడి చేయడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి హత్య కేసు నమోదు చేసన పోలీసులు, నిందితులను అరెస్టు చేశారు.

# జైల్లో ఖైదీ విచిత్ర ప్రవర్తన.. ఆస్పత్రికి తీసుకెళ్లి బాడీ ఎక్స్ రే తీయగా..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 7:** జైలు అంటే క్రిమినల్స్ ఉండే ప్లేస్. అక్కడ కట్టుదిట్టమైన భద్రత.. పూర్తి స్థాయి నిఘా ఉంటుంది. ఎవరైనా లోపల ఉన్న తమ వాళ్లను ముందుస్తు దరఖాస్తు పెట్టుకోవాలి. ఇక జైల్లో ఖైదీలకు కఠిన నియమ నిబంధనలు ఉంటాయి. అయితే ఓ ఖైదీ దగ్గర మొబైల్ ఉండడాన్ని చూసి జైలు అధికారులు కంగుతిన్నారు. అంతేకాకుండా అతడు దాచిపెట్టిన తీరు చూసి అధికారులు కంగుతిన్నారు. ఈ ఘటన గుజరాత్‌లోని భావ్‌నగర్ జైల్లో వెలుగుచూసింది. రవి బరయ్య(33) అనే ఖైదీ పోక్సో కేసులో అరెస్ట్ అయి.. ఈ ఏడాది అక్టోబర్ 19 నుంచి గుజరాత్‌లోని భావ్‌నగర్ జిల్లా జైల్లో ఉంటున్నాడు. జైలు లోపల ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ అనుమతి ఉండదు. అయితే డిసెంబర్ 4న తనిఖీల సమయంలో.. మొబైల్ ఫోన్ ఛార్జర్ కనిపించడంతో అధికారులకు డౌట్ వచ్చింది. ఖైదీలు అందరి వద్ద వెతికినా ఫోన్ దొరకలేదు. అయితే రవి బరయ్యపై అనుమానంతో అతడి సెల్ అంతా గాలించినా ఫోన్ దొరకలేదు. అయినా అతనిపై అనుమానం పోలేదు. వెంటనే స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లి రవికి బాడీ ఎక్స్-రే తీయించారు. స్కానింగ్‌లో మల ద్వారంలో మొబైల్ ఉన్నట్లుగా తేలింది. దీంతో అధికారులు నివ్వెరపోయారు. ఘటనపై జైలు అధికారులు ఫిర్యాదు చేయగా.. ఖైదీల చట్టంలోని సెక్షన్ 42, 43, 45(12)ల కింద కేసు నమోదు చేశారు. నిషేధిత మొబైల్ ఫోన్, ఛార్జర్ జైల్లోకి ఎవరు తీసుకొచ్చారు. రవి ఎంతకాలంగా ఫోన్ వినియోగిస్తున్నాడు అనే విషయాలపై జైలు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఫ్లైట్లోనే దుకాణం పెట్టిన కరువు జంట... సీక్రెట్‌గా షూట్ చేసిన సిబ్బంది.. వీడియో వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 7:** దాంపత్యం అనేది నాలుగు గోడల మధ్య రహస్యంగా జరిగేది. ఆలుమగల బంధం అత్యంత గోప్యంగా ఉంటుంది. మూడో కంటికి తెలియకుండా జరిగించేదే సంసారం. అలాంటిది ఓ జంట.. సభ్యత మరిచి పబ్లిక్‌గా లైంగిక చర్యలో పాల్గొన్నారు. దీన్ని రహస్యంగా సిబ్బంది చిత్రీకరించి.. మరింత అల్లరి పాలుజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఘటన బ్యాంకాక్ నుంచి జూరిచ్‌కు వెళ్తున్న స్విస్ ఎయిర్ విమానంలో చోటుచేసుకుంది.

నవంబర్‌లో బ్యాంకాక్ నుంచి జూరిచ్‌కు వెళ్తున్న కమర్షియల్ ఫ్లైట్ స్విస్ ఎయిర్ విమానంలో దంపతులు ప్రయాణం చేస్తున్నారు. విమానం గగనతలంలో ఉండగా.. జంట ఓ చోటకు వెళ్లి లైంగిక చర్యలో పాల్గొన్నారు. అయితే దీన్ని గమనించిన విమాన సిబ్బంది.. రహస్యంగా మొబైల్‌లో షూట్ చేశారు. అనంతరం కాక్‌పిట్ సిబ్బంది.. గ్రూప్ చాట్‌లో వీడియోను ఫార్వడ్ చేశారు. అది కాస్త ఆయా సోషల్ మీడియా గ్రూప్‌లకు చేరుకుని వైరల్‌గా మారింది. దీన్ని గమనించిన ఎయిర్‌లైన్ సంస్థ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సిబ్బంది తీరును తీవ్రంగా ఖండించింది. ప్రయాణికుల గోప్యతను




ఉల్లంఘించినందుకు స్విస్ ఎయిర్ సంస్థ విచారణకు ఆదేశించింది. ప్రయాణికుల భద్రతకు ఆటంకం కలిగించిన సిబ్బందిపై చర్యలకు ఉపక్రమించింది. స్విస్ ఎయిర్ సిబ్బంది తీరుపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రయాణికుల గోప్యతను ఉల్లంఘించారంటూ స్విస్ ఎయిర్ సంస్థపై మండిపడుతున్నారు. దంపతుల అనుమతి లేకుండా ఎలా రికార్డ్ చేస్తారంటూ నిలదీస్తున్నారు. సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.




# వీడు ఇంటికాడ చెప్పి రాలేదు... పడుకుని కాళ్లతో స్టీరింగ్‌ని కంట్రోల్ చేస్తున్న లారీ డ్రైవర్..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 7:** ట్రక్కును నడపాలంటే ఎంతో ఏకాగ్రత అవసరం. ఏ మాత్రం అజాగ్రత్త వహించిన భారీ మూల్యం తప్పదు. అయితే.. లారీ నడిపేటప్పుడు స్టీరింగ్‌పై రెండు చేతులు ఉంచి కంట్రోల్ చేయాల్సి ఉంటుంది. కాళ్ల బ్రేక్, యాక్సిలరేటర్, క్లచ్‌ను నియంత్రిస్తాయి. వీటితో పాటు చేతితో గేర్లు వేస్తాం. కానీ.. తాజాగా సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఓ వ్యక్తి కేవలం తన పాదాలతో స్టీరింగ్ కంట్రోల్ చేస్తూ.. వాహనాన్ని నడపడం కనిపిస్తుంది. సుమారు 10 సెకన్ల క్లిప్‌లో డ్రైవర్ వెనుక సీటుపై పడుకుని ఈ ఫీట్ చేస్తున్నాడు. ఈ వీడియో రోడ్డు భద్రతకు సంబంధించి వినియోగదారుల మధ్య చర్చకు దారితీసింది. ట్రక్‌లో పడుకుని స్టీరింగ్‌ని కంట్రోల్ చేస్తున్న వ్యక్తిని చూసి అందరూ షాక్ అవ్వడమే కాకుండా తన ప్రాణాల కోసం కాకపోయినా ఇతరుల ప్రాణాలను కాపాడాలని సూచిస్తున్నారు. ఈ వీడియో తమిళనాడుకి చెందినది. %చీ 52 వీ% 1635 నంబర్ గల ఈ ట్రక్ తమిళనాడులోని సేలం జిల్లాలో రిజిస్టర్ అయినట్లు చూపిస్తుంది. ఈ ట్రక్కుపై 'శ్రీ సాయి సప్తగిరి' అనే బోర్డు కూడా అమర్చబడి ఉంది. ఓ ఎక్స్ వినియోగదారుడు ఈ వీడియోను పోస్ట్ చేశాడు. ఇది చాలా ప్రమాదకరమైనదని అభివర్ణించాడు. వేల మంది ఈ వీడియోను చూశారు. లారీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరికొందరు భారీ రిస్క్ తీసుకుంటున్నారని రాసుకొచ్చారు. ఈ వీడియోను తమిళనాడు పోలీసులు, రాష్ట్ర ముఖ్యమంత్రిని ట్యాగ్ చేసి.. ఈ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఒడిశా నుంచి గంజాయి రవాణా..

- శామీర్‌పేటలో 26 కిలోలు పట్టివేత
- ఏడుగురు సభ్యుల ముఠా అరెస్టు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ రాములు

**శామీర్‌పేట, డిసెంబర్ 7 :** ఒడిశా నుంచి నగరానికి తరలిస్తున్న గంజాయిని శామీర్‌పేట పోలీసులు పట్టుకున్నారు. ఏడుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 26 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేట్‌బషీర్‌బాగ్ ఏసీపీ రాములు వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ ధూల్‌పేట్‌కు చెందిన అనికేశ్ సింగ్ పాతనేరస్తుడు. జైలులో ఏర్పడిన పరిచయంతో రాహుల్ ద్వారా ఒడిశా నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తరలించి విక్రయించేందుకు పథకం వేశారు. ఇందులో భాగంగా ఒడిశా రాష్ట్రం, మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన గంజాయి స్మగ్లర్ మీనాభాయిని ఫోన్‌లో సంప్రదించారు. కారులో గంజాయి తీసుకుని డ్రైవర్ నయన్‌దాస్, గీత మండల్, గీతమిస్త్రి, బాలికతో కలిసి హైదరాబాద్‌కు బయలుదేరి శామీర్‌పేట మండలానికి వచ్చారు. ఇక్కడ అనికేశ్ సింగ్, రోహిత్, రాజ్‌సింగ్, రాహుల్‌లు బైక్‌లపై ముందు వస్తుండగా కారు వెనకాల వస్తుంది. దీనిపై సమాచారం అందుకున్న మేడ్చల్ జోన్ ఎస్‌వోటీ, శామీర్‌పేట పోలీసులు శామీపేటలో కారును ఆపి తనిఖీ చేయగా దాదాపు రూ.13 లక్షల విలువ చేసే ఎండు గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వెంటనే కారులో ఉన్నవారితోపాటు బైక్‌లపై ఉన్న మొత్తం ఏడుగురు సభ్యులను అదుపులోకి తీసుకుని, కారు, రెండు బైక్‌లు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే టోల్ ఫ్రీ




నంబర్ 18005996969కు సమాచారం ఇవ్వాలనిఏసీపీ కోరారు. సమావేశంలో సీఐ శ్రీనాథ్, డీఐ గంగాధర్, ఎస్‌వోటీ సీఐ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎస్‌ఐలు హారిక, పరశురామ్, ధశరత్, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL


https://epaper.eyyaltynews.com/

'చూసి మురావ్వలె'

ఆదివారం 08 -12-2024



## తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా దిల్ రాజు




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 7:** టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి కల్పించింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయనను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యార్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. ఆయన ఈ పదవిలో రెండేండ్ల పాటు కొనసాగనున్నారు. దిల్ రాజు అసలు పేరు వెంకటరమణా రెడ్డి. 1990లో పెళ్లి పందిరి సినిమాతో డిస్ట్రిబ్యూటర్‌గా కెరీర్ ప్రారంభించారు. అనంతరం దిల్ సినిమాతో నిర్మాతగా మారారు. ఆ చిత్రం విజయం సాధించడంతో ఆయన పేరు దిల్ రాజుగా మారింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై సినిమాలు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ సినిమాలే కాకుండా చిన్ని చిత్రాలు కూడా నిర్మిస్తూ అనేకమందికి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్నవారిని ప్రోత్సహించేందుకు గాను దిల్ రాజు డ్రీమ్స్ పేరుతో కొత్త బ్యానర్ ప్రారంభిస్తున్నానని ఇటీవలే ప్రకటించారు. దీనికోసం ఒక వెబ్‌సైట్‌ను కూడా లాంచ్ చేయనున్నారు. ఆయన ప్రస్తుతం మూడు సినిమాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అగ్రదర్శకుడు శంకర్, రామ్‌చరణ్ కాంబినేషన్‌లో ఆయన నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' జనవరి 10న, వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా జనవరి 14న విడుదల కానున్నాయి. వీటితోపాటు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో 'తమ్ముడు' సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు.



## హాట్! ఈ సెక్సీ స్విమ్‌సూట్‌లో షామా సికందర్ సిజిల్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 7:** ప్రేమ్ అగ్గన్ మరియు మన్ వంటి చిత్రాలతో తన కెరీర్ ప్రారంభించిన నటి షామా సికిందర్ యే మేరీ లైఫ్ హై అనే సీరియల్‌తో ఓవర్‌నైట్ సెన్సేషన్ అయ్యింది. పేరు మరియు కీర్తితో పాటు, ఈ సీరియల్ ఆమెకు 'ఉత్తమ నటి' విభాగంలో అనేక అవార్డులను కూడా అందుకుంది. ఆ తర్వాత వచ్చిన టీవీ సీరియల్స్ మరింత రెచ్చి పోయిన ఈ అమ్మడు తాజా ఫోటోలు అభిమానులను మత్తెక్కిస్తున్నాయి.

## యూఎస్‌లో అల్లు అర్జున్‌కి పాలాభిషేకాలు.. షాక్‌లో అమెరికన్స్..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 7:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటించిన పుష్ప 2 సినిమా వైల్డ్ గా రికార్డ్స్ బ్రేక్ చేస్తుంది. విడుదలైన మొదటి రోజు నుండే కాసుల వర్షం కురిపిస్తుంది. ఊహించని స్థాయిలో బ్లాక్ బస్టర్ టాక్ తో దూసుకుపోతున్న ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్ లో మునిగి తేలుతున్నారు బన్నీ ఫ్యాన్స్. పుష్ప 2 రిలీజ్ కాకముందు నుండే నెక్స్ట్ లెవెల్ లో సెలబ్రేషన్స్ చేసిన ఫ్యాన్స్ హిట్ అయ్యాక ఆగుతారా. ఇక బన్నీ కి వరల్డ్ వైడ్ గా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా అమెరికాలోని చికాగోలో పుష్ప 2 సినిమా రిలీజ్ కావడంతో అక్కడి బన్నీ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున హంగామా చేశారు. థియేటర్స్ ముందు బన్నీ కటౌట్ కి పాలతో అభిషేకం చేశారు. అంతే కాదు 'రాజులకే రాజు పుష్ప రాజు' అనే నినాదాలతో బన్నీ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇక బన్నీ పై ప్రేమతో బాంబులు కాలుస్తూ, పాలతో అభిషేకం చెయ్యడం చూసిన అక్కడి అమెరికన్స్ షాక్ అయ్యారు.



## హీరోయిన్‌ను పెళ్లి చేసుకున్న 'కలర్ ఫొటో' దర్శకుడు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 7:** కలర్ ఫొటో సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రాజ్, నటి చాందినీ రావు మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టారు. తిరుమలలో వీరిద్దరి పెళ్లి ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో సుహాస్ దంపతులతో పాటు నటుడు వైవా హర్ష తదితరులు హాజరై సందడి చేశారు. సందీప్ పెళ్లికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కలర్‌ఫొటో సినిమాతో డైరెక్టర్‌గా మంచి ఫేం సంపాదించాడు సందీప్ రాజ్. ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఛాయి బిస్కెట్‌లో షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్ మొదలుపెట్టిన ఈ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ డెబ్యూ సినిమాగా కలర్ ఫొటో ఓటీటీలో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. నటి చాందిని రావు విషయానికి వస్తే.. కలర్‌ఫొటో, రణస్థలి, హెడ్ అండ్ టేల్స్‌తోపాటు పలు వెబ్ సిరీస్‌లలో నటించించింది. చాందిని రావు ప్రొడక్షన్ హౌస్‌ను కూడా మెయింటైన్ చేస్తుంది. సందీప్ రాజ్ ప్రస్తుతం రోషన్ కనకాలతో సినిమా ప్రకటించాడని తెలిసిందే. ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ షురూ కానున్న ఈ చిత్రం 2025లో విడుదల కానుంది.

## క్లీవేజ్ అందాలతో రుచి సింగ్ కిల్లింగ్ లుక్.. చూస్తే పోరగాళ్ల మైండ్ బ్లాకే...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 7:** నటి రుచి సింగ్ సోషల్ మీడియాలో వరుస ఫోటో షూట్ల తో ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటూ వస్తుంది.. తాజాగా ఫిట్ డ్రెస్సులో క్లివేజ్ షో చేసింది.. హాట్ అందాలతో కిల్లింగ్ లుక్ ఫోటోలను నెట్టింట షేర్ చేసింది..ఆ ఫోటోలు ఇంటర్నెట్ ను షేక్ చేస్తున్నాయి..



## సోఫీ చౌదరి అందాల మెరుపులు.. సొగసులతో చిచ్చుపెట్టేస్తోందిగా !

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 7:** మత్తెక్కించే అందాలతో కుర్రకారు తెగ అట్రాక్ట్ చేస్తోంది సోఫీ చౌదరి. అందాల వడ్డింపులో ఈ ముద్దుగుమ్మ చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు.తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు వైరల్ గా మారాయి.





## అషు రెడ్డి బోల్డ్ లుక్స్.. తన బాడీ అలాంటిదంటూ షాకింగ్ కామెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 7:** తన లేలేత పరువాలను ఆన్ లైన్ మాధ్యమాలపై పెట్టేసి రచ్చ చేస్తుంటుంది అషు రెడ్డి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి.

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.
**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com